క్లుప్తంగా

షిరిడీ సాయినాథునికి పూజలు



ప్రత్యేక అలంకరణలో సాయినాథుడు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలో బొందిలిపురం లోని సాయి దర్బార్‌లో షిరిడీ సాయినాథునికి ప్రత్యేక పూజలు గురువారం నిర్వహించారు. ఆలయ అర్చకులు సంతోష్ బ్రహ్మ, సురేష్ బ్రహ్మల ఆధ్వర్యంలో స్వామివారికి ఉదయం కాకాడ హారతి, వస్త్రాలంకరణ సేవ, పుష్పాలంకరణ సేవ జరిగింది. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు ప్రారంభం



చినరావుపల్లిలో పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: సంతసీతారాంపురం పంచాయతీలోని చినరావుపల్లి, బలిజిపేట గ్రామాల్లో గురువారం ఉపాధి హామీ పనులను స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు దుంప చిన్నారెడ్డి ప్రారంభించారు. ఉదయం , మధ్యాహ్నం వేళల్లో పనులు నిర్వహించి గరిష్ట వేతనం వచ్చేలా ఉపాధి సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవి నేపథ్యంలో తాగు నీరు అందుబాటులో ఉంచాలన్నారు.

వైద్య రంగానికి పెద్దపీట



ఆస్పత్రిని ప్రారంభిస్తున్న ఎంపీపీ, తదితరులు

జి.సిగడాం: విద్య, వైద్య రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎంపీపీ మీసాల సత్యవతి, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కంది రమాదేవి అన్నారు. మండల కేంద్రంలో జీఎస్ఆర్ హెల్త్ కేర్ ఆస్పత్రిని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారన్నారు. ప్రతీ పల్లె అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే విద్య, వైద్య, తాగు, సాగునీరు ఉండాలన్నారు. ఎస్‌ఐ సామంతుల రామారావు, యూనియన్ బ్యాంకు మేనేజర్ టి.వైకుంఠరావు, సర్పంచ్‌లు ముద్దాడ ఈశ్వరమ్మ, బాలి రమేష్, అల్లు జోగినాయుడు, భూపతి సురేష్‌కుమార్, బగాది అప్పలనాయుడు ఎంపీటీసీ కీర్తి తవుడమ్మ, కుదిరెళ్ల గోవిందరావు, కుదిరెళ్ల బుజ్జి, బెవర ఈశ్వరరావు, పార్టీ నాయకులు ఎ.జగన్నాథం, కొరగంజి సూర్యనారాయణ, మీసాల ధానకర్ణ, బాలి అప్పలసూరి, పైల త్రినాథరావు పాల్గొన్నారు.

మహా గణపతి హోమం



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: జగద్గురు ఆది శంకరాచార్యుల జయంతి ఉత్సవాల్లో భాగంగా గుజరాతీ పేటలోని రాజరాజేశ్వరి పీఠంలో మహా గణపతి హోమం గురువారం నిర్వహించారు. పీఠం నిర్వాహకులు పెంట రామచంద్రశేఖర శర్మ ఆధ్వర్యంలో అష్టోత్తర శతమోదక హవనం, చండీపారాయణలు చేపట్టారు. కార్యక్రమంలో సుసరాపు దుర్గాప్రసాద్ శర్మ, వశిష్ట కార్తికేయ శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విద్యారణ్య స్వామి జయంతి



వక్త ప్రసాద్‌ను సత్కరిస్తున్న మందిరం సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక ఉపనిషన్మందిరంలో విద్యారణ్య స్వామి జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రచించిన వేదాంత–పంచదశి గ్రంథంపై తెలుగు ఉపాధ్యాయుడు డాక్టర్ పీవీఎస్ ప్రసాద్ వివరించారు. అనంతరం మందిరం సభ్యులు వక్తను సత్కరించారు. కార్యక్రమంలో సనపల నారాయణమూర్తి, తవుడు, అప్పలకొండ, దుర్గారావు, ఎం.ఎ.భట్లు, సోమలింగం, అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో పారదర్శక పాలన

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్
- గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన



రణస్థలంలో బుక్‌లెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే కిరణ్ కుమార్

రణస్థలం: రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పారదర్శక పాలన అందిస్తున్నారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోని రణస్థలం, భావరాజుపాలెం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడారు. సీఎం జగన్ వచ్చిన తరువాత అందిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు వివరించారు. నాలుగేళ్లలో చేకూరిన లబ్ధిని తెలియజేసే బుక్‌లెట్‌ను అందజేశారు. ఇంకా ఎమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ఇళ్ల కాలనీలు, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ అసరా, వసతి దివెన, ఆరోగ్య శ్రీ, వైఎస్సార్ పింఛన్, రైతు భరోసా ఇలా అన్నీ పథకాలు అర్హతే ప్రామాణికంగా అందజేస్తున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగన్‌ను మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ టొంపల సీతారాం, వైస్ ఎంపీపీ రాయిపురెడ్డి భుజంగరావు, మండల నాయకులు మహంతి పెదరామినాయుడు, మైలపల్లి కామరాజు, లంకలపల్లి ప్రసాద్, చిల్ల వెంకటరెడ్డి, గొర్లె అప్పల నర్సునాయుడు, మహంతి చినరామినాయుడు, రెడ్డి విశ్వేశ్వరరావు, పిల్ల ఆనందరావుపాత్రుడు, కరిమజ్జి భాస్కరరావు, కిల్లారి రమణ, మహిళా అధ్యక్షురాలు గురాన మానస, పైడి శ్రీనివాసరావు, రణస్థలం మాజీ సర్పంచ్ పిన్నింటి లక్ష్మంనాయుడు, గ్రామ నాయకులు మహంతి గురునాయుడు, పసుపురెడ్డి సురేష్, మహంతి జోగినాయుడు, భాస్కరరావు, కెల్ల కోటేశ్వరరావు, గొర్లె కోటి, మహంతి సురేష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్



బంటుపల్లి పరిశ్రమ వద్ద కార్మిక సంఘ నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్ కుమార్

రణస్థలం: రెగ్యులర్ ఉద్యోగులకు పూర్తి జీతాలు చెల్లిస్తూ పని కల్పిస్తున్న యూబీ యాజమాన్యం ఒప్పంద కార్మికులకు పని కల్పించడంలో అలసత్వం వహించడం సరికాదని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ అన్నారు. అర్ధాంతరంగా నిలుపుదల చేసిన ఒప్పంద కార్మికులందరినీ విధుల్లోనికి తీసుకోవాలని బంటుపల్లి యూబీ పరిశ్రమ ఎదుట ధర్నా చేస్తున్న ఒప్పంద కార్మిక కుటుంబ సభ్యులకు గురువారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యునైటెడ్ బ్రేవరీస్ యాజమాన్యం ఒప్పంద కార్మికులందరికీ పూర్తిస్థాయిలో పనిదినాలు కల్పించాలన్నారు. గత మూడు సంవత్సరాలుగా పరిశ్రమ యాజమాన్యం ఆర్డర్లు లేవనే సాకుతో ఒప్పంద కార్మికులకు 13 రోజుల పనిదినాలు ఇస్తూ చాలిచాలని జీతాలు చెల్లించడం సరికాదన్నారు. ప్రస్తుతం ఆ సగం రోజులు కూడా పని కల్పించకుండా పర్మినెంట్ ఉద్యోగులతో పనులు చేసుకునేలా ప్రయత్నాలు సాగించడం సమంజసం కాదన్నారు. గత 20 సంవత్సరాలుగా పని చేస్తున్న 600 మంది కార్మిక కుటుంబాలను రోడ్డున పడేసేలా పరిశ్రమ యాజమాన్యం చేస్తున్న చర్యలను తక్షణమే నిలిపివేసేలా చూస్తానని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బంటుపల్లి పరిశ్రమ యాజమాన్యంతో మాట్లాడి ఒప్పంద కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చి పని దినాలు కల్పించాలని చెప్పారు. బెంగళూరు ప్రధాన కార్యాలయ యాజమాన్యంతో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా చూస్తామని హామీ ఇచ్చారు. పరిశ్రమ వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జే.ఆర్.పురం సీఐ ఎస్.ఆదాం, ఎస్సై జి.రాజేష్ ఆధ్వర్యంలో భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, బంటుపల్లి మాజీ సర్పంచ్ పాశపు ముకుందరావు, నాయకులు పిషిణి లక్ష్మణరావు, పతివాడ సత్యం, దన్నాన సీతారాం, బడి రాంబాబు, మహంతి సత్యనారాయణ, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.హెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు, యూబీ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఐ.నారాయణరావు, జె.గంగరాజు ఉన్నారు.

మజ్జిగ పంపిణీ



ఆలయం వద్ద మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం



శ్రీకాకుళం అర్బన్: మజ్జిగ పంపిణీ చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పాలకొండ రోడ్డులో విజయ గణపతి ఆలయం వద్ద ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ప్రతిరోజూ దాతల సహకారంతో ఆలయ కమిటీ ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నిర్వాహకుడు ఇప్పిలి హరి మాట్లాడుతూ ఎండ వేడిమి నుంచి ఉపశమనం కోసం మజ్జిగను పాదచారులకు అందజేస్తున్నామని తెలియజేశారు.

మారుతీ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో...

శ్రీకాకుళం అర్బన్: నగరంలోని విశాఖ–బీ కాలనీలో ఉన్న షిర్డీసాయి మందిరం వద్ద మారుతీ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సాయి మందిర కమిటీ సభ్యులు పైడి రాజ్యలక్ష్మి, అప్పారావు దంపతులు, కొంక్యాన గోవిందరాజులు చారిటబుల్ ట్రస్టు, జిల్ ఫౌండేషన్ సహకారంతో మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వాకర్స్ ఇంటర్నేషనల్ 102 డిప్యూటీ గవర్నర్, మారుతీ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు కొంక్యాన మురళీధర్ మాట్లాడుతూ ప్రతిఏటా వేసవికాలంలో మారుతీ వాకర్స్ క్లబ్, కొంక్యాన గోవిందరాజులు చారిటబుల్ ట్రస్టు తరపున మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. వాకర్స్ క్లబ్ గౌరవాధ్యక్షుడు వి.వివేకానంద మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు మారుతీ వాకర్స్ క్లబ్ ముందంజలో ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏపీ డబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొంక్యాన వేణుగోపాల్, మందిర కమిటీ ట్రెజరర్ ఇప్పిలి భవానీ, కార్యదర్శి శేఖర్ బాబు, వాకర్స్ సభ్యులు వై.శివన్నాయుడు, వై.శ్రీనివాసరావు, కోరాడ విశ్వనాథం, కొంక్యాన శివశంకర్, ఆలయ మేనేజర్ గోపాలకష్ణ, నారాయణ, నారాయణ సేవా సమితి సభ్యులు పోలీస్ శ్రీను, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

పరిశోధనల ప్రాముఖ్యత తెలుసుకోవాలి



సదస్సులో పాల్గొన్న విద్యార్థులతో డాక్టర్ హరిమిత్రా, కిరణ్మయి తదితరులు

శ్రీకాకుళం న్యూకాలనీ: సైన్స్ పరిశోధనల ప్రాముఖ్యతను విద్యార్థులు తెలుసుకోవాలని గీతం యూనివర్సిటీ ప్రొఫెసర్, బాబా ఆటమిక్ రీసెర్చ్ సెంటర్ సభ్యుడు డాక్టర్ ఎం.హరిమిత్రా అన్నారు. నగరంలోని కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాలలో సైన్స్, దాని ఆవశ్యకతపై ఎస్–20 పేరిట అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ హరిమిత్రాతో పాటు ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ ప్రొఫెసర్ డాక్టర్ కిరణ్మయి మాట్లాడుతు సైన్స్ పరిశోధనలపై పాఠశాల స్థాయి నుంచే ప్రాథమిక అవగాహన అవసరమన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్వీ వేణుగోపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

సత్తాచాటిన బాలికలు



యమునను అభినందిస్తున్న వార్డెన్ లలిత

శ్రీకాకుళం పాతబస్టాండ్: ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల వసతి గృహం–4, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని అంబటి యమున ఎంపీసీలో 962 మార్కులు సాధించి కళాశాలలో మొదటి స్థానంలో నిలిచింది. అలాగే అదే హాస్టల్‌లో చదువుతున్న బర్నాన మానస 944 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలవగా, కొప్పల పావని 936 తృతీయ స్థానంలో నిలిచింది. దీంతో విద్యార్థినులను వసతి గృహ వార్డెన్ జి.లలిత అభినందించారు. హాస్టల్ విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించినందుకు జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి అనురాధ, ఏబీసీడబ్ల్యూవో ఎల్.అప్పారావు ఆనందం వ్యక్తం చేశారు.

వార్షికోత్సవం నేడు

శ్రీకాకుళం రూరల్: మండల పరిధిలోని పెదపాడు పరిసర ప్రాంతంలో ఉన్న కేంద్రీయ విద్యాలయం వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం నిర్వహించనున్నట్లు స్కూల్ ప్రిన్సిపాల్ శంకరయ్య గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ హాజరవ్వనున్నట్లు తెలిపారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం నేడు

అరసవల్లి: శ్రీకాకుళం రూరల్ మండల పరిధిలోని అలికాం 33/11 కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా పొన్నాం, బట్టేరు, నవనంబాడు, గొల్లపేట, అలికాం, రోణంకి తదితర గ్రామాల్లో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు డివిజనల్ ఈఈ సత్తారు బయ్యన్నాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలి

ఎచ్చెర్ల: ప్రతి ఒక్కరూ భక్తిభావంతో ముందుకు సాగాలని ఉపన్యాసకులు ఎస్.నర్సింహమూర్తి సూచించారు. మండలంలోని ధర్మవరం పంచాయతీ రామజోగిపేట గ్రామంలో గల శ్రీరామ మందిరం వద్ద తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీకాకుళం శాఖ వారి ఆధ్వర్యంలో గురువారం ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులో భాగంగా పండితులు, ఉపాన్యాసకులు నర్సింహమూర్తి పాల్గొని శ్రీరామాయణంపై ఉపన్యాసం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానంశాఖ ప్రోగ్రాం అధికారి ఎం.లలితమణి, ప్రసాద్, స్థానిక పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

'గుర్తింపు రద్దు చేయడం సరికాదు'



నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

శ్రీకాకుళం అర్బన్: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ వ్యతిరేక విధానాలకు నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ పోస్టల్ ఎంప్లాయీస్ (ఎన్ఎఫ్‌పీఈ) సంఘం అడ్డుగా నిలుస్తోందన్న అక్కసుతో ఉద్దేశపూర్వకంగా సంఘాన్ని రద్దు చేయడం సరికాదని ఆ సంఘ ప్రతినిధులు మండిపడ్డారు. ఈ మేరకు శ్రీకాకుళంలోని ప్రధాన తపాలాశాఖ కార్యాలయం వద్ద ఎన్ఎఫ్‌పీఈ ఉద్యోగులు గురువారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ ఎన్ఎఫ్‌పీఈ తపాలా శాఖలో అత్యధిక సభ్యత్వం కలిగి ఉన్న యూనియన్ అని, కేవలం రైతుల ఉద్యమానికి ఆర్థిక సాయం అందించారనే సాకుతో సంఘం గుర్తింపును రద్దు చేసినట్లు ఉత్తర్వులు విడుదల చేయడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా పోస్టల్ సంఘ కార్యదర్శి గణపతి, ఎఫ్ఎన్‌పీవో సంఘ కార్యదర్శి వేణుగోపాలరావు, వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి సుందరరావు, పెన్షనర్ అసోసియేషన్ కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా సాహితీ స్రవంతి కార్యదర్శి కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వ్యవస్థను కాపాడాలని వినతి



జేసీకి వినతిపత్రం అందజేస్తున్న మహిళలు

శ్రీకాకుళం పాతబస్టాండ్: పవిత్ర వివాహ వ్యవస్థను కాపాడాలని మహిళా న్యాయవాదులు, పలువురు మహిళలు గురువారం జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్‌కు ఆయన చాంబర్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వలింగ వివాహాలకు దేశ అత్యున్నత న్యాయస్థానం అనుకూలంగా ఉందని తెలుస్తోందని, ఇదే జరిగితే పవిత్ర వివాహ బంధానికి విఘాతం కలుగుతుందని, దీనిపై ప్రజల అభిప్రాయాలను ఉన్నత న్యాయస్థానానికి కలెక్టర్, జేసీ వంటి ఉన్నతాధికారుల ద్వారా తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో సత్యవాణి, రామలక్ష్మి, ధనలక్ష్మి, చిన్నమ్మడు, ఉమా, రమణమ్మ, లలిత తదితరులు పాల్గొన్నారు.

బ్లూక్రాస్‌కు తెలంగాణ పిలుపు



తెలంగాణకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న బ్లూక్రాస్ బృందం

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వీధి కుక్కల నియంత్రణ శస్త్ర చికిత్సలు దిగ్విజయంగా చేస్తున్న బ్లూక్రాస్ సంస్థకు తెలంగాణ రాష్ట్రం నుంచి పిలుపువచ్చినట్లు సంస్థ చైర్మన్ డాక్టర్ పాట్నూరు సూర్యం తెలిపారు. ఈ మేరకు గురువారం బ్లూక్రాస్ బృందాన్ని తెలంగాణకు పంపించేందుకు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా సూర్యం మాట్లాడుతూ వీధి కుక్కల నియంత్రణకు తమవంతు సహకారం అందిస్తున్నామన్నారు. కుక్కల నియంత్రణ ఎక్కడ అవసరమనుకుంటే అక్కడికి వెళ్లి సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా రోడ్డుపక్కన ఉండే నిరాశ్రయులు, భిక్షాటన చేసుకునేవారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు.

మౌలిక వసతుల కల్పనపై సర్వే



జంగాలపాడు పాఠశాలలో భోజనం వడ్డిస్తున్న అధికారులు

బూర్జ: మండలంలోని జంగాలపాడు, బొడ్డపాడు, గోపిదేవిపేట గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనపై తహసీల్దార్ ఎస్.రమణారావు, ఎంపీడీఓ ఎం.రవీంద్రబాబు గురువారం సర్వే నిర్వహించారు. సీతంపేట ఐటీడీఏ పీఓ ఆదేశాల మేరకు ఈ సర్వే చేపట్టారు. తాగునీరు, విద్యుత్, రహదారులు, అంగన్‌వాడీ, పాఠశాలల నిర్వహణ, హౌసింగ్, విద్య, వైద్యం తదితర వాటిపై సర్వే చేసి నివేదికలు తయారుచేశారు. జంగాలపాడు ప్రాథమిక పాఠశాలలో తాగునీటి సమస్య గుర్తించారు. మధ్యాహ్న భోజనం సమయంలో అన్నం, సాంబారు, టమాటా పచ్చడి ఇవ్వడంతో గమనించి విద్యార్థులకు అధికారులు స్వయంగా వడ్డించి మెనూ విధిగా అమలు చేయాలని సూచించారు. హౌసింగ్ ఏఈ రమణమూర్తి, మండల ఇంజినీరింగ్ అధికారి మౌనిక, సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

30న నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీలు



ట్రోఫీలు ఆవిష్కరిస్తున్న అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు

లావేరు: మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఈ నెల 30న పెదలింగాలవలస గ్రామానికి చెందిన లుకలాపు యువసేన ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి వాలీబాల్ లీగ్ నిర్వహించడం జరుగుతుందని వైఎస్సార్ సీపీ నాయకుడు లుకలాపు అప్పలనాయుడు అన్నారు. మండలంలోని లింగాలవలస గ్రామంలో గల జగనన్న ప్రజాసేవ కార్యాలయం వద్ద గురువారం అప్పలనాయుడు, పార్టీ నాయకులు వాలీబాల్ లీగ్ ట్రోఫీలు ఆవిష్కరించారు. వెంకటాపురం గ్రామంలోని పెట్రోల్ బంకు ఎదురుగా ఉన్న స్థలంలో వాలీబాల్ లీగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 29వ తేదీ సాయంత్రం 5 గంటల వరకూ ఈ లీగ్‌లో పాల్గొనే జట్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. విన్నర్, రన్నర్ ట్రోఫీలతోపాటు నగదు బహుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల వారు సెల్ నెంబర్లు- 9666209445, 8309077389ను సంప్రదించాలన్నారు. సర్పంచ్‌లు శివాంగం నాగరాజు, గొర్లె రామినాయుడు, లావేరు హైస్కూల్ పీఎంసీ చైర్మన్ లంకపల్లి మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు లుకలాపు లక్ష్మణరావు, జగ్గురోతు రాము, మీసాల నారాయణరావు, పతివాడ గురునాయుడు, సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక చికిత్సపై అవగాహన



పాథమిక చికిత్సపై అవవాహన కల్పిస్తున్న రెడ్ క్రాస్ సిబ్బంది

ఎచ్చెర్ల క్యాంపస్: విపత్తుల సమయంలో ప్రాథమిక చికిత్స కీలకమని జిల్లా రెడ్ క్రాస్ క్రాస్ కోఆర్డినేటర్ ఎస్.కె.సత్యనారాయణ అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం యూనిట్–2 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరం అరిణాంఅక్కివలసలో కొనసాగుతోంది. ఈ శిబిరంలో భాగంగా గురువారం రెడ్ క్రాస్ సంస్థ విపత్తులు, అత్యవసర సమయాల్లో చేపట్టాల్సిన సీపీఆర్ శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక చికిత్స వల్ల ప్రాణాలు నిలబడతాయన్నారు. తీర ప్రాంతంలో వలంటీర్లకు సైతం శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. అనంతరం వర్సిటీ యోగా ఫిట్‌నెస్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.తారకరామారావు యోగా, ధ్యానం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. శిబిరం పీఓ డి.తాతారావు, సర్పంచ్ అంబటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సుభద్రాపురంలో ఆంజనేయస్వామి తిరువీధి



ఆంజనేయస్వామి తిరువీధిలో పాల్గొన్న భక్తులు

లావేరు: మండలంలోని సుభద్రాపురం గ్రామంలో గల ఆంజనేయస్వామి ఆలయం వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాట చేశారు. సాయంత్రం గ్రామంలో తిరువీధి చేపట్టారు. సుభద్రాపురం గ్రామానికి చెందిన వారితో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు పరిశీలన



శిగురుకొత్తపల్లిలో ఉపాధి పనులు పరిశీలిస్తున్న ఎంపీడీఓ

లావేరు: ఉపాధి హామీ పనులను సక్రమంగా చేపట్టాలని ఎంపీడీఓ కె.సురేష్‌కుమార్ అన్నారు. మండలంలోని శిగురుకొత్తపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను గురువారం పరిశీలించారు. మస్టర్లు జాబితాలను తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం పనులు చేయాలన్నారు. ఉదయం, మధ్యాహ్నం సమయాల్లో పనులు చేపట్టాలన్నారు. ఏపీఓ ఆర్.సత్యవతి ఉన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.40 వేల సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న రిటైర్డ్ సీఐ రమణయ్య

పాతపట్నం: మండల కేంద్రంలోని కేథారేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి పాతపట్నానికి చెందిన రిటైర్డ్ సీఐ బొడ్డాన రమణయ్య, కాంతమ్మ దంపతులు రూ.40 వేల ఆర్థిక సహాయం అందించారు. ఆలయంలో నీలమణిదుర్గ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ అక్కందర సన్యాసరావు చేతుల మీదుగా గురువారం అర్చకులకు రూ.40 వేలు అందజేశారు. ఆలయ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని రమణయ్య తెలిపారు. వార్డు మెంబర్ కిల్లంపల్లి రమేష్ పాల్గొన్నారు.

తెల్లదోమ తెగులుపై అప్రమత్తం



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఉద్యానవన శాఖాధికారులు

మందస: ఉద్యానవన పంటలకు సోకుతున్న తెల్లదోమ తెగులుపై రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉద్యానవనశాఖాధికారి ఆర్.వి.వి.ప్రసాద్, ఆమదాలవలస కేవీకే విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ నీలవేణి అన్నారు. మందస మండలం నారాయణపురం పంచాయతీలో గురువారం పలాస, మందస మండలాల ఉద్యానవనశాఖాధికారి సీహెచ్ శంకర దాసు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఇటీవల కొబ్బరి, ఆయిల్‌పామ్ తోటల్లో రూగోస్ సర్పిలాకార తెల్లదోమ తీవ్రత అధికంగా ఉందన్నారు. వీఏఏలు, వీహెచ్ఏలు తెల్లదోమ ఉధృతిపై అప్రమత్తంగా ఉండాలని, రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామస్థాయిలో తోటబడి, వ్యవసాయ సలహామండలి, రైతు సంఘాల ద్వారా చైతన్యం చేయాలన్నారు. ముందుగా నారాయణపురం రైతు భరోసా కేంద్రంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో హెచ్ఏ శంకర్‌దాసు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెల్లదోమ నివారణకు తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. అనంతరం కరపత్రాలు, పోస్టర్లు, పుస్తకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏడీఏ జగన్మోహనరావు, సర్పంచ్ బత్తిని తేజేశ్వరరావు, ఎంపీటీసీ గొరకల పార్వతి, వైఎస్సార్ సీపీ నాయకుడు గొరకల కేశవరావు, ఆర్బీకే ఇన్‌చార్జి కె.వెన్నెల, రైతులు, వీఏఏలు, వీహెచ్ఏలు పాల్గొన్నారు.